dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ | 25 ఆదివారం, అక్టోబర్ 2026




# ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికీ మెరుగైన వైద్యంతో భరోసా కల్పించాలి

## కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ డీసీ :**

ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రతీ రోగికి ధైర్యం కల్పించేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి లో ఎల్లప్పుడూ పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. శనివారం ఆమె కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని ఆకస్మికం గా సందర్శించి, క్షేత్రస్థాయిలో పలు వార్డులు, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. జీజీహెచ్‌లోని ఎంఎన్‌డబ్ల్యూ యూనిట్, మహిళా వార్డు, ఓపీ, సర్జికల్ విభాగాలను కలెక్టర్ పరి శీలించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పల కరించారు. అందుతున్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలు సుకున్నారు. రోగులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా వైద్యు లు, సిబ్బంది బాధ్యతా యుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో రోగుల కు మెరుగైన వసతులు కల్పించేందుకు చేపడుతున్న మరమ్మతు పనులను టీజీఎంఐడీసీ అధికారులతో కలిసి పరిశీలించారు.



ప్యాచ్‌వర్క్‌లు, మరుగుదొడ్లు, గదులు, కిటికీల పనులు అత్యంత నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని, పనుల వల్ల రోగులకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకూడదని స్పష్టం చేశారు. గుండె సంబంధిత వ్యాధిగ్రస్తుల కోసం సుమారు రూ. 6.5 కోట్ల భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన క్యాత్ ల్యాబ్ మరియు క్రిటి కల్ కేర్ సెంటర్‌ను ఆమె పరిశీలించారు. వీటిని తక్షణ మే పూర్తిస్థాయిలో వినియో గంలోకి తీసుకువచ్చి పేద రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం (MCH) ఆవరణలో రూ. 35 లక్షలతో నిర్మించనున్న రోగుల సహాయకుల విశ్రాంతి గదుల షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, టీజీఎంఐడీసీ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ పనుల్లో వేగం పెంచాలి

## కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం

**కరీంనగర్ డీసీ :**

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి వద్ద శరవేగంగా సాగుతున్న ప్రభుత్వ మెడికల్ కాలేజ్, విద్యార్థుల హాస్టళ్లు, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను స్పష్టంగా ఆదేశించారు. శనివారం నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించిన ఆమె, వివిధ భవనాల పురోగతిని, మిగిలి ఉన్న పనుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థుల హాస్టల్ భవనాలు: రాబోయే నెల రోజుల్లోగా విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. మెడికల్ కళాశాల ప్రధాన భవనంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులపై పూర్తిస్థాయి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆర్అండ్‌బీ డీఈ శ్రీకాంత్‌ను ఆదేశించారు. నర్సింగ్ కళాశాల & హాస్టల్: టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నర్సింగ్



కాలేజీ, హాస్టల్ భవన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయని, నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో టీజీఎంఎస్ఐడీసీ ఈఈ విశ్వప్రసాద్‌తో పాటు సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






KARIMNAGAR TOWN GOLD, SILVER & JEWELLERY MERCHANTS WELFARE ASSOCIATION

Karimnagar - 505 001, Telangana.

కరీంనగర్ టౌన్ గోల్డ్, సిల్వర్ & జువెల్లరీ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్

(రి.నెం. 2/2010)

Please Scan Every Month to Pay Membership Fee

తేది : 24 OCT 2026

సమయం : మధ్యాహ్నం 12-00

| వస్తువు | తులం ధర | 10 గ్రా॥ల ధర |
|---|---|---|
| బంగారం ధర 999 | 169480 | 145300 |
| వెండి ధర 999 | 2333 | 2000 |
| ఆర్నమెంట్ ధర (+) చార్జీలు అదనం | | 135130 |

ధరలు ఎప్పటికప్పుడు మారును, కావున గమనించగలరు.

# నీటిని పొదుపుగా వాడాలి

**గంభీరావుపేట డీసీ**

ఎలినినో ప్రభావంతో నీటి సమస్య తలేత్తకుండా పొదుపుగా వాడాలని మండల ప్రత్యేక అధికారి హనుమంత్ నాయక్ అన్నారు. శనివారం గంభీరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏంపీడీఓ అనుమల్ల రాజేందర్ అధ్యక్షతన సర్వ సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలినినో నేపథ్యంలో గ్రామాల్లో నీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుండే నీటిని పొదుపు చేసే చర్యలు చేపట్టాలన్నారు. పలు గ్రామ సర్పంచ్ లకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎలినినో ప్రభావాన్ని గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రైతాంగానికి నీటి కొరతతో పాటు విద్యుత్ కోతలు ఏర్పడే అవకాశాలు ఉన్నందున వరి పంట వేయకుండా రైతులు ఆరుతడి పంటలవైపు మొగ్గు చూపే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

dctelugu.com
డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 25 ఆదివారం, అక్టోబర్ 2026




# భూముల రీసర్వే వేగవంతం చేయాలి

- సర్వేకు అవసరమైన యంత్ర పరికరాలు, సాంకేతిక సదుపాయాలను సమకూర్చుకోవాలి
- రెవెన్యూ శాఖ కార్యదర్శి డీ ఎస్ లోకేష్ కుమార్
- రీ సర్వే పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ డీసీ**

భూ రీసర్వే మొదటి దశను వేగవంతం చేసి, ఎంపిక చేసిన గ్రామాల్లో త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డీ ఎస్ లోకేష్ కుమార్ ఆదేశించారు. భూ రీసర్వే పనుల పురోగతిపై రెవెన్యూ శాఖ కార్య దర్శి డీ ఎస్ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, కరీంనగర్ కలె క్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డీ ఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ... భూ రీసర్వే మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. సర్వే పనులకు అవసరమైన ప్రణాళిక రూ పొందించుకోవాలని సూచించారు. భూ రీసర్వే పనుల్లో వేగం పెంచేందుకు అవసరమైన సిబ్బంది, సాంకేతిక వనరులు, యంత్ర పరికరాలను సమకూ ర్చుకొని నిర్ణీత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. సర్వే సిబ్బందికి అవసరమైన శిక్షణ, సాంకేతిక మార్గ దర్శకత్వం అందించి పనులు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. భూ రీసర్వే సమయంలో ఎదురయ్యే స్థానిక సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూ సరిహద్దులకు సం బంధించిన సమస్యలు, భూ రికార్డుల్లో వ్యత్యాసాలు, ఇతర సాంకేతిక ఇబ్బందుల పరిష్కారానికి అవస రమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ రీసర్వే పనులకు అవసరమైన యంత్ర, సాంకేతిక పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాలను జిల్లా స్థాయిలో ముం దుగానే సమకూర్చుకోవాలని సూచిం చారు. సర్వేలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించు కుంటూ, భూములకు సంబం ధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు భూ రీసర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు.

## నిబంధనలకు అనుగుణంగా రీ సర్వే

రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో రీ సర్వే పకడ్బందీగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. రీ సర్వే పై అటవీ శాఖ, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమావేశం నిర్వహించామని తెలిపారు. అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వివరించారు.